# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలి..!

### ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ టౌన్ జూన్ 11 (మనం న్యూస్) :**దేశ సమగ్ర అభివృద్ధికి ,బడుగు బలహీన వర్గాల ఆర్థిక,సామాజిక అభ్యున్నతే లక్ష్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో వారి ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించి సమాజ నిర్మాణానికి పాటుపడిన ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ మజ్జిగపు పద్మాసుధాకర్ రెడ్డి,జెడ్పిటిసి ఇరుగు మంగమ్మ,ఎంప్పిటిసి పళ్ళ వీరయ్య,కట్ట మల్లేష్ గౌడ్,పరశురాములు,కోడిరెక్క రాధిక,కలుకూరి వేణు,అంబెడ్కర్ విగ్రహ దాతలు ఎలిజాల రమేష్,డాక్టర్ ఈశం జానకి రాములు,డాక్టర్ శ్రీరాములు,భోగారి శ్రీరాములు తదితరులు ఉన్నారు.నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో సాయంకాలం సమయాన ఇరానీ చాయ్ తాగుతూ ముచ్చటిస్తున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# బస్టాండ్ కూల్చివేతను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

### –అఖిలపక్ష నాయకులు



**కట్టంగూర్– జూన్ 11 (మనం న్యూస్ ):** సుమారు 10 గ్రామాలకు ప్రజల అవసరాల కోసం చెరువు అన్నారం స్టేజి వద్ద బస్టాండు నిర్మించారు ఈ బస్టాండు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉన్నది కానీ ఆదివారం కొంతమంది బస్టాండ్ పక్కన హొటల్ నిర్వహిస్తున్న వాళ్లు మరియు అయిటి పాముల మాజీ ఎంపిటిసి పబ్బు వెంకన్న సహకారంతో లోకల్ అథారిటీ వాళ్లకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా. ఎలాంటి అనుమతులు లేకుండా బస్టాండ్ కూల్చివేయడానికి ప్రయత్నం చేశారు దీంతో సుమారు 7 లక్షల నష్టం ఈ విషయం తెలుసుకున్న నల్గొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అఖిలపక్ష నాయకులతో అన్నారం స్టేజి వద్ద ధర్నా నిర్వహించారు ఈ విషయం తెలుసుకున్న కట్టంగూరు జడ్పిటిసి తరాల బలరాం మద్దతు తెలిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బాధితులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చిన వాహనాలను సీజ్ చేశారు. వచ్చిన కార్మికులను స్టేషన్ కు తీసుకెళ్లారు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి కట్టంగూర్ జడ్పిటిసి తరాల బలరాం మాజీ ఎంపీటీసీలు కక్కిరేణిరామస్వామి గుండుగోని రాములు చిలుముల రామస్వామి ఇటుకులసురేందర్ చిలుముల కృష్ణయ్య, రామ్ రెడ్డి ,సుధాకర్. దెందే శ్రీను, సురేష్ , మహేష గంగాదేవి గూడెం, అన్నారం ఐటిపాముల ,తేలువారిగూడెం, గార్లవాయిగూడెం, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సర్కార్ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలిః ఎమ్మెల్సీ




**తిరుమలగిరి జూన్ 11 మనం న్యూస్ః** ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత గ్రామ ప్రజలదేనని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో తెలంగాణ పౌరస్పందన వేదిక తుంగతుర్తి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ..... దూరపు కొండలు నులుపు అనే చందంగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన భోదించే ఉపాధ్యాయులు ఉంటారని, గ్రామాలలో పిల్లలందరు ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించి తమ ఆదాయాన్ని ప్రైవేటు స్కూళ్లకు ఖర్చు చేస్తున్నారని, సర్కార్ బడులలో ప్రస్తుతం ఆంగ్లవిద్య అందుబాటులోకి వచ్చిందని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వేదిక జిల్లా అధ్యక్షుడు ధనమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగ, సర్పంచ్ ఎర్ర శోభ, ఎల్లయ్య, ఎంఈఓ శాంతయ్య, లక్ష్మయ్య, దేవారాజ్, కిషన్, శోభ తదితరులు పాల్గోన్నారు.

## ఆర్థికసాయం



**త్రిపురారం, జూన్ 11 (మనం న్యూస్) :** త్రిపురారం మండలకేంద్రానికి చెందిన అలంపల్లి హరీష్ గత 15 రోజుల క్రితం ఎక్సిడెంట్ లో తన కుడికాలు కోల్పోవడం జరిగిందిలి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి, హరీష్ ను పరామర్శించి హార్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. వారి వెంట మండల కాంగ్రెస్ అద్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ మండల నాయకులు చిలుముల శ్రీను, టౌన్ కాంగ్రెస్ అద్యక్షుడు అనుముల వెంకట్, రెడ్డి,తదితరులు ఉన్నారు.

## సరదాగా చాయ్ కబుర్లు




**మునుగోడు జూన్ 11 (మనం న్యూస్):** సహచర ఎమ్మెల్యేలతో వారి వారి నియోజకవర్గాల అభివృద్ధి పనులపై సరదాగా ఛాయా తాగుతూ కబుర్లు వేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలకు హాజరై సాయంకాల సమయంలో క్లాక్ టవర్ సెంటర్ లో ఇరానీ చాయ్ తాగుతూ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు లు నల్లగొండ అభివృద్ధి అందాలపై జిల్లాలోని వివిధ నియోజకవర్గాల అభివృద్ధి పలు అంశాలపై సరదాగా ముచ్చట ఇచ్చిన దృశ్యం మనం కెమెరాకు చిక్కింది.

## ఏకచారికి ఆర్థిక సహాయం అందించిన లయన్స్ క్లబ్ సభ్యులు



**తిరుమలగిరి జూన్ 11 మనం న్యూస్ః** మండల పరిధిలోని తొండ గ్రామానికి చెందిన ఏంకోజు ఏకచారికి లయన్స్ క్లబ్ సభ్యులు సారంగుల నర్సయ్య 68వ పుట్టిన రోజు సందర్భంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జలగం రామచందర్ గౌడ్ మాట్లాడుతూ.... ఏంకోజు ఏకచారి గత మూడు సంవత్సరాల నుండి కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడని, ఆసుపత్రిలో చూపించుకునేందుకు స్థోమత లేక కుటుంబ పోషణ భారంగా మారటంతో, తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా నిత్యవసర సరుకులు 50 కేజీల బియ్యం, కిరాణ సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఐతే శ్రీనివాస్, కోశాధికారి డా. సురేష్‌కూమార్, సభ్యులు వెంకట్‌రెడ్డి, పద్మారెడ్డి, కృష్ణమాచారి, నాగేంద్ర, గిరిగౌడ్, గణేష్, మధు, శ్రీనివాస్, లక్ష్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

